


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 08 మార్చి 2022







## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

స్త్రీని శక్తి స్వరూపిణిగా భావిస్తారు మన భారతీయులు. గిరులు, విరులు, నదులు సమస్త ప్రకృతిని స్త్రీ రూపంగా స్తుతిస్తూ వారిని గౌరవించడం మన సనాతన సంప్రదాయంలో ఒక భాగం. అటువంటి స్త్రీమూర్తుల విజయాలకు హర్షద్వానాలు పలుకుతూ జరుపుకునే మహిళాదినోత్సవం శుభతరుణాన మాతృమూర్తులు, ఆడపడుచులు యావత్ మహిళా లోకానికి నా పక్షాన, జనసేన పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షాలు అంటూ ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిగా..సోదరిగా..భార్యగా..తనయగా..అవాజ్యమైన ప్రేమానురాగాలు అందించే మహిళామణులను ఎంత కొనియాడినా తక్కువే. నవీన కాలంలో వారు సాధించని విజయాలు లేవు. వారు అధిరోహించని పదవులూ లేవు. నేను జనసేన పార్టీని స్థాపించి కొనసాగిస్తున్న రాజకీయ యజ్ఞంలో మా వీర మహిళలు అందిస్తున్న సేవలు, వారి అండదండలు వెలకట్టలేనివి. చిరస్మరణీయమైనవి. స్త్రీలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ శాంతి సౌభాగ్యాలు పరిఢవిల్లుతాయని మన ధర్మ శాస్త్రాలు చెబుతున్న వాఖ్యాలు సదా ఆచరణీయం. సర్వదా అనుసరణీయం. మహిళాభ్యున్నతికి, వారికి రాజకీయ, ఆర్ధిక, సాంఘికంగా సమాన అవకాశాల సాధనలో మహిళలకు నావంతు సహకారం అనునిత్యం ఉంటుందని ఈ సందర్భంగా పునరుద్ఘాటిస్తున్నానని జనసేనాని తెలిపారు.



## రాజధాని నిర్మాణం కోసం రైతులది వజ్ర సంకల్ప పోరాటం





★ రైతుల లక్ష్యంలో చిత్తశుద్ధి ఉంది... హైకోర్టు తీర్పు అమలయ్యే వరకూ వారి వెన్నంటే

శతఘ్ని న్యూస్: సుమారు 35 వేల ఎకరాల భూములను రాజధాని నిర్మాణం కోసం అందించిన రైతులు 811 రోజులుగా చేస్తున్న పోరాటం వజ్ర సంకల్పంతో కూడుకున్నదిగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో అభివర్ణించారు. రాజధాని కోసం తాము సాగు చేసుకొంటున్న భూములను సమీకరణలో త్యాగం చేశారు. ఆ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టి వేస్తూ ఇచ్చిన తీర్పులోని అంశాలు అమలయ్యే వరకూ పోరు ఆగదని రైతులు చేస్తున్న దీక్షలు సంకల్ప బలంతో కూడుకున్నవి. ప్రజాస్వామ్య విధానంలో.. గాంధేయ మార్గంలో తాము చేస్తున్న సంగ్రామం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడుకోవడంతోపాటు రాజధాని అమరావతిని నిర్మింపచేసుకోవాలనే చిత్తశుద్ధి ఉంది. రాజధాని వికేంద్రీకరణ పేరుతో ఈ ప్రభుత్వం చేపట్టిన నిర్ణయాలు, చర్యలను నిరసిస్తూ రైతులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు చేస్తున్న పోరాటంలో వారు ఎన్నో ఇబ్బందులు, అవమానాలు, కేసులను తట్టుకొని నిలబడ్డారు. ఆ సహనమే వారికి శ్రీరామరక్ష. హైకోర్టు తీర్పు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తూ ఇతర మార్గాలు వెదుకుతుంది అనే భావన రైతుల్లో ఉంది. అంటే రాజధాని రైతాంగం దృష్టిలో రాష్ట్ర ప్రభుత్వం విశ్వసనీయత కోల్పోయినట్లే. హైకోర్టు తీర్పును గౌరవిస్తూ నిర్దుష్ట కాలపరిమితిలో రాజధాని నిర్మాణం కోసం, అదే విధంగా రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లను అభివృద్ధి చేసి ఇవ్వాలి. అమరావతి నిర్మాణం అయ్యేవరకూ పోరాడాలనే లక్ష్యంతో ఉన్న రైతుల వెన్నంటి జనసేన ఉంటుందని జనసేనాని స్పష్టం చేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 08 మార్చి 2022


## జనసేన ఆవిర్భావ సభ చిరస్థాయిగా మిగిలి పోవాలి

★ప్రజలంతా ఎదురు చూస్తున్న పండుగ ఇది
★అందుకు తగ్గట్లు అంతా సిద్ధం చేద్దాం
★ఊరూవాడా జెండాలు, ఫ్లెక్సీలు, కటౌట్లతో నింపేద్దాం
★అతిథులను సాదరంగా ఆహ్వానిద్దాం....సౌకర్యాలకు లోటు లేకుండా చూద్దాం
★జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని రాష్ట్రం కోరుకుంటోంది
★విజయవాడ, కృష్ణా జనసేన కమిటీల సమావేశంలో పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్




శతఘ్ని న్యూస్: ఈ నెల 14వ తేదీన జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభ మన చరిత్ర, సంస్కృతి ఉట్టిపడేలా... మన ప్రాంత ఔన్నత్యం ప్రతిబింబించేలా ఉంటుందని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ సభ రాష్ట్ర రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతుందని ఆకాంక్షించారు. ఈ సభ కోసం జనసైనికులతో పాటు రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని, పోలీస్ శాఖ పర్మిషన్లు ఇచ్చినా, ఇవ్వకపోయినా సభ నిర్వహించి తీరుతామని చెప్పారు. రహదారులు జనసేన జెండాలతో నిండి పోవాలని, పండగ వాతావరణం తీసుకురావాలని జనసేన నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం మంగళగిరి పార్టీ కార్యాలయంలో విజయవాడ, కృష్ణా జనసేన కమిటీల సమావేశం జరిగింది. ఆవిర్భావ సభను ఎలా విజయవంతం చేయాలి అనే దానిపై నాయకులకు, కమిటీ సభ్యులకు మనోహర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... “ ఆవిర్భావ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది జనసైనికులు, వీర మహిళలు తరలి వస్తారు. వాళ్లందరినీ కృష్ణా, గుంటూరు జిల్లా నాయకులు సాదరంగా ఆహ్వానించాలి. వాళ్లకు అవసరమైన ఆహారం, మంచినీళ్లు దారిలోనే అందించాలి. వాళ్లు సభకు వచ్చిన దగ్గర నుంచి సభ పూర్తయ్యి తిరిగి వెళ్లే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అందుకు అనుగుణంగా సీటింగ్, వాళ్లు సభకు చేరుకోవడానికి ప్రత్యేక దారి ఏర్పాటు చేస్తున్నాం. అలాగే ఎటువంటి అసౌకర్యం కలగకుండా టాయిలెట్ల ఏర్పాట్లు జరుగుతున్నాయి. వాళ్లు ఎక్కడ ఉన్నా సభ కనిపించేలా ఎల్.ఇ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నాం.

### ★ ముఖ్యమంత్రి పిచ్చి నిర్ణయాలపై సమరానికి సిద్ధమవ్వాలి

ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోతోంది. మొండి పట్టుదల, పిచ్చి నిర్ణయాలతో అన్ని వర్గాలకు నష్టం వాటిల్లుతోంది. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఆయన వైఖరిపై మనమంతా సమరానికి సిద్ధమవ్వాలి. ఈ సభే దానికి నాంది కావాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ నాయకత్వం అవసరమని ప్రజలు బలంగా నమ్ముతున్నారు. వాళ్లలో ధైర్యం నింపే విధంగా అధ్యక్షులవారు కూడా పని చేసుకుంటూ వెళ్తున్నారు. జనసేన పార్టీ స్థాపించినప్పుడు ఆయన ఎన్నో అవమానాలు, ఇబ్బందులకు గురయ్యారు. అయినా ఆ రోజు దేనికోసమైతే పార్టీ ఏర్పాటు చేశారో... ఈ రోజుకీ వాటికే కట్టుబడి ఉన్నారు. ఈ రోజు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలుగా మధ్యతరగతి, పేద కుటుంబాల నుంచి వచ్చిన వ్యక్తులు పోటీ చేయగలుగుతున్నారు అంటే దానికి కారణం ఆయన పార్టీ స్థాపించడమే.

### ★ పర్మిషన్ ఇవ్వకున్నా సభ జరిగి తీరుతుంది

సభ నిర్వహణ కోసం మన పార్టీ నాయకులు పోలీసు శాఖ పర్మిషన్ల కోసం ప్రయత్నిస్తున్నారు. వాళ్లు ఇస్తారనే నమ్మకం ఉంది. ఒకవేళ రాజకీయ ఒత్తిళ్లతో అనుమతులు ఇవ్వడానికి నిరాకరించినా.. సభ మాత్రం జరిగి తీరుతుంది. అందులో ఎలాంటి సందేహం లేదు. ఈ సభా వేదిక నుంచి మన అధినేత ఏం మాట్లాడతారా అని ప్రజలందరూ ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, మనం ఏ మార్గంలో నడవాలి? రాజకీయ పరంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి అన్న దానిపై పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారు. ఇతర పార్టీల్లా జనసేన పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదు. ప్రజా సమస్యలపై మాత్రమే పోరాటం చేస్తుంది. అందుకు నిదర్శనమే సార్వత్రిక ఎన్నికల్లో ఓడిపోయిన నాలుగు నెలలకే భవన నిర్మాణ కార్మికుల కోసం రోడ్ల మీదకు వచ్చాం. ఈ సభను అందరూ సొంత కార్యక్రమంలా భావించి విజయవంతం చేద్దాం.

### ★ రెచ్చగొడతారు... రెచ్చిపోవద్దు

సభకు ఆటంకం కలిగించడానికి చాలా మంది ప్రయత్నిస్తారు. మాటలతో రెచ్చగొడతారు, ఇబ్బంది పెట్టాలని చూస్తారు. రాజకీయాల్లో ఇవన్నీ సహజం. జనసేన నాయకులు గానీ, జనసైనికులు గానీ, వీరమహిళలు గానీ వారి ఉచ్చులో పడొద్దు. ఎక్కడా కూడా సహనం కోల్పోవద్దు. ఇంత పెద్ద స్థాయిలో మీటింగ్ జరుగుతుంటే అసూయతో రగిలిపోయి తప్పుడు ప్రచారాలు చేస్తారు. మీరు మాత్రం ఇంట్లో సొంత కార్యక్రమం చేస్తున్నట్లు హుందాగా వ్యవహరించండి. ఈ సమావేశం గురించి రాష్ట్ర ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోండి. సోషల్ మీడియాలో ప్రచారం చేయండి. స్థానికంగా మీడియా సమావేశాలు ఏర్పాటు చేయండి. అన్ని జిల్లాల నుంచి వచ్చే జనసైనికులను ఆహ్వానించడమే కాకుండా.. మన నాయకులు, కార్యకర్తలను సమావేశానికి తీసుకెళ్లేలా ప్రణాళిక రూపొందించుకోవాలి. సభ విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని” కోరారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, సహ కార్యదర్శి శ్రీమతి పోతిరెడ్డి అనిత, మచిలీపట్నం ఇంఛార్జ్ బండి రామకృష్ణ, పామర్రు, గుడివాడ నియోజకవర్గాల స్థానిక సంస్థల ఎన్నికల ఇంఛార్జులు తాడిశెట్టి నరేష్, బూరగడ్డ శ్రీకాంత్, బొలిశెట్టి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి ప్రధాన కార్యాలయానికి బయలుదేరిన వీరమహిళలు

శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లా, జనసేన పార్టీ రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యులు శ్రీమతి పెండ్యాల శ్రీలత మరియు పసుపులేటి పద్మావతి ల ఆధ్వర్యంలో రేపు జనసేన పార్టీ మంగళగిరి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు అనంతపురం జిల్లా నుంచి జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శులు మరియు అనంతపురం జిల్లాలోని 14 నియోజక వర్గాల నుంచి దాదాపు 40 మంది వీరమహిళలు అనంతపురం నగరంలోని పెండ్యాల శ్రీలత స్వగృహం నుంచి బయలుదేరడం జరిగింది.







SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 08 మార్చి 2022


# జనసేన ఆవిర్భావ సభకు అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నాం

★ఏర్పాట్లలో పార్టీ యంత్రాంగం తలమునకలై ఉంది
★రోడ్లు, లైట్లతో సహా సౌకర్యాలన్నీ కల్పిస్తున్నాం
★ఆహారం, మంచినీరుకు ఢోకా లేదు
★మహిళలకు ప్రత్యేక వసతులు
★అన్ని అంశాలూ స్పృశిస్తూ సాగనున్న పవన్ కళ్యాణ్ ప్రసంగం
★సభా ప్రాంగణం వద్ద మీడియాతో పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్




శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం ఇప్పటం గ్రామంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభకు చక చక ఏర్పాట్లు జరుగుతున్నాయని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఎన్నో రాజకీయ ఒత్తిళ్లు ఎదురైనా సభ నిర్వహణ కోసం భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది పాలకులు అహంకారంతో ప్రజాస్వామ్యాన్ని అణగతొక్కాలని చూస్తున్నారని, అంతిమంగా గెలిచేది ధర్మమేనని అన్నారు. సోమవారం సాయంత్రం ఆవిర్భావ సభ స్థలిని సందర్శించారు. సభ ప్రాంగణం, వేదిక నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ... " ఆవిర్భావ సభకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సుమారు 7 ఎకరాల్లో సభ ప్రాంగణం ఉంటుంది. వాహనాల పార్కింగ్ కోసం మరో 18 ఎకరాల స్థలాన్ని సిద్ధం చేస్తున్నాము. మూడు ప్రధాన రహదారుల నుంచి ఈ ప్రాంతానికి చేరుకోవచ్చు. విజయవాడ – చెన్నై జాతీయ రహదారి నుంచి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో సభను ఏర్పాటు చేశాం. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే జనసైనికులకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఆహారం, మంచినీరుతో పాటు మహిళలకు టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా సభా స్థలికి చేరుకొని, అంతే జాగ్రత్తగా తిరిగి వెళ్లేలా ఈ ప్రాంతంలో రోడ్లను మరమ్మతులు చేయిస్తున్నాం. అలాగే లైట్లు ఏర్పాటు చేస్తున్నాం. సభను విజయవంతం చేయడానికి పార్టీ నుంచి 12 కమిటీలు నియమించాం. ఆ కమిటీలు పనులు చురుగ్గా జరిగేలా చూస్తున్నాయి.

★ భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించనున్న అధ్యక్షులు పవన్ కళ్యాణ్

రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఈ సభ చిరస్థాయిగా మిగిలి పోతుంది. అమరావతి రైతుల పోరాటం... ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయం, వైసీపీ పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టంపై అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తారు. అలాగే పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు ఏ విధంగా పనిచేయాలని, ప్రజల్లోకి ఎలా వెళ్లాలి వంటి అంశాలపై రోడ్డు మ్యాప్ అందిస్తారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రసంగం కోసం జనసేన శ్రేణులతో పాటు యావత్తు రాష్ట్రం ఆస్తకిగా ఎదురుచూస్తోంది.

★ పోలీసులు సహకరిస్తారని నమ్ముతున్నాం

సభ నిర్వహణకు అనుమతుల కోసం ఫిబ్రవరి 28న పోలీసు ఉన్నతాధికారులకు లెటర్ రాశాం. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని కోరాం. అయితే ఇప్పటికీ పోలీస్ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు రాలేదు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి బిజీగా ఉన్నామని చెబుతున్నారు. త్వరలోనే సభ స్థలికి వస్తామని చెబుతున్నారు. వాళ్లు ప్రభుత్వ పరంగా భద్రత చర్యలు తీసుకుంటారనే నమ్మకం మాకు ఉంది. ఒకవేళ భద్రత చర్యలు తీసుకోని పక్షంలో మా నాయకులకు ఉన్న అనుభవంతో సభ శాంతియుతంగా జరిగేలా మేమే చర్యలు తీసుకుంటామని" చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు సయ్యద్ జిలానీ, నయూబ్ కమాల్, భూములిచ్చిన రైతులు పాల్గొన్నారు.

# చిరంజీవి యువత ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

* మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం
* జనసేన వీరమహిళలకు సత్కారం
* ముఖ్యఅతిథిగా హాజరైన పాలవలస యశస్వి




శతఘ్ని న్యూస్: విజయనగరం, మార్చ్ 8న, అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం, అయ్యన్నపేట జంక్షన్ వద్ద, విజయనగరం జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు) మహిళా దినోత్సవం వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్ద కేవలం మహిళలుకు మెగావైద్య శిబిరాన్ని నిర్వహించారు. శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుంచి ప్రముఖ వైద్యులు డాక్టర్ సింధూరి వద్దాధి వచ్చిన మహిళలకు తనిఖీలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్ పాలవలస యశస్వి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరంజీవి యువత సేవలు వెలకట్టలేనివని, సమాజానికి చేసేసేవల్లో మెగాఫ్యామిలీ అభిమానులు సమాజంలో ముందుంటారని, మహిళా దినోత్సవం సందర్భంగా ఇలా వైద్య శిబిరాన్ని నిర్వహించి, ఇలా మహిళలును సత్కరించటం అభినందనీయమని అంటూ విజయనగరం జిల్లా చిరంజీవి యువత చేసేసేవలను ఆమె కొనియాడారు. విజయనగరం జిల్లా చిరంజీవి అధ్యక్షుడు, జనసేన సీనియర్ నాయకుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లటమే లక్ష్యంగా చిరంజీవి యువత పనిచేస్తుందని,అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు రవణం స్వామినాయుడు,రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు పి.భవానీ రవికుమార్ సారధ్యంలో మరెన్నో సేవాకార్యక్రమలే లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు. అనంతరం శ్రీమతి పాలవలస యశస్వి తోపాటు జనసేన వీరమహిళలు తుమ్మి లక్ష్మీ రాజ్, గంట్లాన పుష్పకుమారి, మాతాగాయత్రి, పద్మశ్రీ దాస్, భారతి మరియు డాక్టర్ సింధూరి లకు విశిష్ట అతిథిలుగా హాజరైన శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ పెద్దలు ఎడ్ల గణేష్, కర్రోతు ఈశ్వరప్రసాద్ ల చేతులమీదుగా సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు అంబులెన్స్ శివ, అనిల్, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు పతివాడ నారాయణ రావు, జిల్లా చిరంజీవి యువత, జనసేన యువనాయకులు సారికి మురళి మోహన్, కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, చెల్లూరి ముత్యాల నాయుడు, సారికి విశ్వనాథ్, హుస్సేన్ ఖాన్, లాలిశెట్టి రవితేజ, కిలారి ప్రసాద్, మిడతాన రవికుమార్, వై. నలమరాజు, కొమ్మూజి సాయి, ఉదయ్, రవికుమార్, పైడిరాజు, సూరిబాబు, ఆలబోయిన శివ, తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం


మంగళవారం, 08 మార్చి 2022




## అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో జనసేన కౌన్సిలర్లు

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి, అమలాపురం, ఆంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని అమలాపురం డివిజన్ పోలీసులు, సచివాలయ మహిళా పోలీసులు నిర్వహించిన 3కె రన్ ను నిర్వహించారు. గడియార స్తంభం నుండి ప్రారంభమైన ఈ 3కెరన్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ డిఎస్పీ మాధవ రెడ్డి ప్రాారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జనసేన కౌన్సిలర్లు గొలకోటి విజయలక్ష్మి, గండి దేవి హారిక పాల్గొన్నారు.



## పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీమతి వినుత కోటా

శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ని మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రక్రియ, పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, జిల్లాలోని రాజకీయ పరిస్థితులు పైన చర్చించడం జరిగింది.

## మరణించిన జనసైనికుని కుటుంబానికి బాసటగా వీరమహిళ ప్రియాసౌజన్య

శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా, నిడదవోలు నియోజకవర్గం, ఉండ్రాజవరం మండలం, వడ్లూరు గ్రామంలో 4 నెలల క్రితం మన జనసైనికుడు మేడపాటి దుర్గాప్రసాద్ చనిపోయినప్పుడు పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఐదు లక్షల రూపాయల భీమా చెక్కు అందజేసిన సమయంలో రాష్ట్ర కార్యదర్శి ప్రియా సౌజన్య వారికి అండగా ప్రతినెల నిత్యావసర సరుకులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేరుస్తు ప్రతి ప్రతినెల నిత్యావసర సరుకులు అందజేస్తున్నారు. అంతేకాకుండా అదే గ్రామంలో దూడు నాగలక్ష్మి అనే మంచానికి పరిమితం అయి పని చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్న వృద్ధురాలికి 7000 సహాయం అందిస్తానని హామీ ఇచ్చి నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## బండారు శ్రీనివాస్ నాయకత్వానికి అండగా మేముంటాం

★జనసేనానే మా అది నాయకుడు.
★శెట్టిబలిజ పెనికేరు గ్రామ యువత, నాయకులు పెద్ద ఎత్తున అధికార పార్టీని వదిలి జనసేనకు మద్దతుగా భారీగా చేరిక.
★జనసేన కొత్తపేట నియోజకవర్గ శెట్టిబలిజ సేవాదళ్ యూత్.




శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, కొత్తపేట నియోజకవర్గంలోని, ఆలమూరు మండలంలో, పెనికేరు గ్రామమందు ఆదివారం రాత్రి పొద్దుపోయాక జరిగిన జనసేన పార్టీ శెట్టిబలిజ గ్రామ నాయకుల మీటింగు 200 మందితో ఎంతో పెద్ద ఎత్తున జరిగింది. పలువురు ప్రముఖ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అధికార పార్టీని వదిలి, పెద్ద ఎత్తున జనసేన పార్టీలోకి, ఏమీ ఆశించకుండా భారీగా చేరికలు జరిగాయి. ఈ భారీ చేరికలు చూసి, కొత్తపేట నియోజకవర్గంలో ఉన్న పలు గ్రామాల వారు విశేషంగా చర్చించుకుంటూ, అధికారం లేకపోయినా, జనసేనాని పవన్ కళ్యాణ్ ఒంటరివాడు కాదని, శెట్టిబలిజ పెనికేరు గ్రామ నాయకులు నిరూపించారని, ప్రజల్లో మార్పు మొదలై పోయిందని, ఇక రాబోయే రోజుల్లో జనసేనాని ప్రభంజనాన్ని ఆపడం ఎవరితరం కాదని, మా అందరి నాయకుడని, అన్ని వర్గాల వారితో పాటు, అన్ని కులాల వారితో పాటు,మా శెట్టి బలిజ కులస్తులను గుండెల్లో పెట్టుకుని చూసే, గొప్ప మనసున్న వ్యక్తి అని, అన్ని కులాల వారికి సమన్యాయం జరగాలని, రాజ్యాధికారం అందరూ సమానంగా పంచుకుందామని, ఏ కులము తక్కువ కాదని, గొప్ప మానవతావాదిగా ముందుకు సాగుతున్న జనసేనానికి మేము ఎందుకు మద్దతు ఇవ్వకూడదని, ఎవడు అడ్డం వచ్చినా జనసేనానికి మేము అండగా నిలబడతామని, పెనికేరు గ్రామం నుంచి పెద్ద ఎత్తున శెట్టి బలిజ కులస్తులు, మాజీ ప్రజాప్రతినిధిలు, ఎక్స్ ఎంపిటిసి శీలం రమణతో పాటు వనచర్ల ధనరాజు నాయకత్వంలో పలువురు శెట్టి బలిజ నాయకులు, శెట్టి బలిజ గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఈరోజు భారీగా చేరికలు అధిక సంఖ్యలో ప్రారంభమయ్యాయి. ఈ చేరిన ప్రతి ఒక్కరికి క్రియాశీలక సభ్యత్వం తోపాటు 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ భీమా పథకం వర్తించే విధంగా వారికి భీమా సౌకర్యం కూడా కల్పించారు. ఇలాంటి గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టిన జనసేనాని లాంటి నాయకుడు భారతదేశ చరిత్రలో ఎవరూ లేదని, ముందు ముందు కూడా ఉండదని, కేవలం ఆంధ్ర రాష్ట్రంలో అన్ని వర్గాలను సమానంగా నడిపించగల నాయకుడుగా, రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రానికి దశ దిశ చూపించే మార్గదర్శకుడుగా, ఒక జనసేనాని మాత్రమేనని ఆశాదీపంగా ఉన్నారని, పలువురు శెట్టి బలిజ నాయకులు మాట్లాడుతూ, ఈ సందర్భంగా యువత, నాయకులు పెద్ద ఎత్తున జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలని జేజేలు పలుకుతూ, బండారు శ్రీనివాస్ నాయకత్వానికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 08 మార్చి 2022




## విజయవాడ పశ్చిమలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం

శతఘ్ని న్యూస్: విజయవాడ పశ్చిమ, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం ఆదివారం విజయవాడ 48వ డివిజన్ అధ్యక్షులు వెంకట రమణ కొరగంజి ఆధ్వర్యంలో ఆంజనేయ వాగు సెంటర్ వినాయకుడి గుడి దగ్గర జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా 100వ సభ్యత్వం డివిజన్ లో ఉన్న యువకుడుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నగర కార్యదర్శి వేవిన నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు పలిశెట్టి ఉమా, ఇలిపిల్లి మురళి, బెవర సత్యనారాయణ, చిరంజీవి శ్రీను, బెవర మంగారావు, ధార్మిక మండలి సభ్యులు రఘుబాబు, సీనియర్ నాయకులు మరుపిళ్ళ సింహాచలం, నోచర్ల పవన్ కళ్యాణ్, దాసిన జగదీష్, తమ్మిన చక్రవర్తి, దిండి నాని, గూడేల దుర్గారావు, ఆవుల ఆనంద్, దుక్క సాంబా, కొరగంజి సాంబ, సింగంశెట్టి రాము, తమ్మిన శంకర్ బాబు, కొమరపురి శాంతారావు, దుర్గాసి లోకేష్, మంతెన దుర్గా ప్రసాద్, పీసా వెంకటేష్, కుందూరి రాజు, దుక్క గోపి, తమ్మిన వెంకటేష్, కత్తిక నాగరాజ్, కౌతువరపు పూర్ణ చందర్ రావు, పూసర్ల నరసింహారావు, బొల్లి నీలం, బొల్లి అప్పారావు, పిల్ల నాగరాజు, వీరమహిళలు, నాయకులు, మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళకి జికె ఫౌండేషన్ ఆర్థికసాయం

శతఘ్ని న్యూస్: విశాఖ, గౌరీ వీధి, వేంకటేశ్వర మెట్టలో నివసిస్తున్న పితాని మరియ అను మహిళ క్యాన్సర్ తో బాధపడుతుందని తెలిసి ప్రతీ నెల లాగే ఈ నెల కూడా 1000/- చొప్పున వారి కుటుంబానికి ఆర్థికంగా జికె ఫౌండేషన్ తరపున ఇవ్వడం జరిగింది. ఈ నెల అందించిన 24వ చెక్కు ఇవ్వడం జరిగింది 24★1000=₹24,000. కావున, సహాయం చేయాలి అనుకునే దాతలు ముందుకు వచ్చి ఫౌండేషన్ సభ్యులను సంప్రదించాలి అని కోరుకుంటున్నామని తెలిపారు.







## అట్లాంటాలో భీమ్లానాయక్ జోరు.. డే వన్ నుంచి తగ్గేదేలే అంటున్న పవన్ ఫ్యాన్స్

★భీమ్లా నాయక్ థాంక్యూ నోట్ ఫ్రం అట్లాంట పి.ఎస్.పి.కె ఫాన్స్

శతఘ్ని న్యూస్: అట్లాంట, భీమ్లా నాయక్ ప్రీమియర్ షో విజయవంతమయిన సందర్భంగా అట్లాంట పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫాన్స్ థాంక్యూ నోట్ ద్వారా తమ కార్యక్రమం విజయవంతమవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

మునుముందుగా బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన మా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు.

అలాగే పవన్ కళ్యాణ్ ప్రతీ సినిమా ప్రీమియర్ షో ఒక వినూత్న శైలిలో, వైవిద్యభరితంగా మరియు రికార్డ్ లు తిరగరాస్తూ చేయగలుగుతున్నాము అంటే అది అట్లాంట అభిమానుల అండదండలే. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

**భీమ్లా నాయక్ అట్లాంట ప్రిమియర్ షో రికార్డ్స్:**

లక్ష క్రాకర్స్ – అమెరికా చరిత్రలోనే ఇంత బారీఎత్తున బాణాసంచా కాల్చడం మన పవన్ కళ్యాణ్ గారి సినిమాతోనే సాద్యం అయ్యింది. పదకొండు వందల డాలర్లు స్పాన్సర్ చేసిన వెంకట్ అయినాబత్తిన (విన్ని రావ్) గారికి మా హృదయ పూర్వక అభినందనలు.

రోజ్వెల్ సిటీ కౌన్సిల్ నుండి క్రిస్టీన్ హాల్ ముఖ్య అతిధిగా విచ్చేసి చక్కటి ప్రసంగం ఇవ్వడం జరిగింది. వారిని శ్రీమతి అర్చనా రెడ్డి గారు కాశీ కండువాతో సత్కరించడం జరిగింది. అంతేకాకుండా అభిమానుల సమక్షంలో వారుకూడా సినిమా మొత్తం చూడడం జరిగింది.

తొమ్మిది అడుగుల నిలువెత్తు కటవుట్ – డిజిమేక్స్ ధియేటర్ ముందు హమ్మర్ వాహనం పై కటవుట్ అభిమానులను అబ్బుర పరిచింది.

హాట్ బ్రెడ్స్ వారు ఎంతో అభిమానంతో ముందుకు వచ్చి ఫుల్ షీట్ కేక్ స్పాన్సర్ చెయ్యడం జరిగింది.

సుమారు 150 భీమ్లా నాయక్ టీ షర్ట్స్ మరియు 100 కాశీ టవల్స్ అభిమానులకు అందజేయడం జరిగింది. సమయానికి తగిన డిజైన్స్ చేయడం మరియు మొత్తం ప్రోసస్ లో మాకు సహకరించిన రుక్మిణి కోట గారికి, గోపాల్ గూడపాటి గారికి మరియు తమ్ముడు నాగు కూనసాని గారికి మా అభినందనలు.

కంఫెటీస్ – సుమారు $300 విలువ చేసిన కంఫెటీస్ ధియేటర్స్ లో పేల్చి, సిల్వర్ స్క్రీన్ ముందు అభిమానుల డేన్స్ తో ధియేటర్ దద్దరిల్లిపోయింది.

డక్కన్ స్పైస్ రెస్టారెంట్ వారు స్నేక్స్ స్పాన్సర్ చెయ్యడం జరిగింది.

అమెరికా ధియేటర్స్ లో అభిమానులు ప్రత్యేకించి వేయించుకొన్న బ్యానర్స్ అంటే అది అట్లాంట మాత్రమే. ధియేటర్ లో ప్రతీ చోట సొంత బ్యేనర్స్ ప్రింట్ చేయించి ధియేటర్ మొత్తం బ్యానర్ మయం చేసిన అభిమానుల అభిమానం గురించి ఎంత చెప్పినా తక్కువే.

పవన్ కళ్యాణ్ ప్రతీ సినిమాకి వారం ముందు నుండి డైలి క్విజ్ పెట్టడం అనవాయితీ. సుమారు 8 మంది విజేతలకు $5 గిఫ్ట్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది.

ప్రైం9 టి.వి చానెల్ వారు అట్లాంట ప్రీమియర్ హంగామాని లైవ్ ప్రసారం చెయ్యడం జరిగింది. వారికి మా ప్రత్యేక అభినందనలు. ముఖ్యంగా మిత్రులు వర్మ గారికి నా నమస్కారములు.

స్పాన్సర్స్ వివరాలు:

కరోతు సురేష్ – $100
రవి యెళిశెట్టి – $100
రాఘవ బోగాది – $100
వెంకట్ కృష్ణ మర్రిఊడి – $100
కృష్ణ మేకల – $100
వెంకట్ అయినాబత్తిన (విన్నీ రావ్) – $1100
మహా రాణా – $100
సాయిరాం కారుమంచి – $100
నాగ పునీత్ చందు – $100
వెంకట్ చెన్నుబొట్ల – $100
హేమంత్ పెనుమత్స – $50
అర్చన రెడ్డి – $50
వెంకట్ జిడుగు – $100
చిన్మయ మంచాల – $200
వెంకట్ గోక్యాడ – $100
15, మని జోగరావ్ చీకరమెల్లి – $100


వీరందికి మా హృదయపూర్వక అభినందనలు.

"ఆడ కాదు ఈడ కాదు...
అమీర్పెట ధియేటర్ కాదు...
అమెరిక గడ్డ మీద,
డిజిమేక్స్ ధియేటర్ లోన,
దద్దరిల్లిన పికె ఫాన్స్.
శభాష్ భీమ్లా నాయక్!"

ఇట్లు,
అట్లాంట పి.ఎస్.పి.కె ఫాన్స్.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 08 మార్చి 2022




## సమస్య పరిష్కరించిన వారికి ధన్యవాదాలు తెలిపిన అమర్ కార్తికేయ

శతఘ్ని న్యూస్: కదిరి, తనకల్లు, బాలసముద్రం సర్వసభ్య సమావేశాల్లో తెలిపిన గ్రామసమస్యలలో ఒక సమస్య నేడు పరిష్కరింపబడింది. బాలసముద్రం స్కూల్ నందు చేతి పంపు, పైప్ లైన్ మోటార్ చెడిపోవడం వలన పిల్లలు ఇబ్బంది పడ్డారు. నేటితో నీటి సమస్య తొలగిపోయినందుకు పిల్లలు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. స్పందించిన ఆర్.ఎస్.డబ్ల్యు జేఈ కవిత, సహకరించిన సెక్రటరీ, సర్పంచ్ మరమ్మత్తులు టీం రమణ రెడ్డి కి మరియు అందరికి జనసేనపార్టీ ఎంపిటిసి అమర్ కార్తికేయ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## జనసైనికునికి మనో ధైర్యాన్నిచ్చిన ఆచంట జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఆచంట, జనసేన కుటుంబ సభ్యుడు సురేష్ గత రెండు సంవత్సరాల క్రితం యాక్సిడెంట్ మోకాలు విరగడంతో అప్పుడు రాడ్లు వేయడం జరిగింది. అవి ఇప్పుడు తీయగా ఆ రాడ్లు పైకి జరిగి చాలా మేజర్ ఆపరేషన్ అయిన కారణంగా ఆదివారం పెనుగొండ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కంబాల బాబులు, పెనుమంట్ర మండలం అధ్యక్షులు కోయా కార్తీక్, జిల్లా జనసేన పార్టీ సెక్రెటరీ చిత్తూరు చిట్టూరి శ్రీనివాసరావు, జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి రవి హరీష్, సిద్ధాంతం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాస్, పెనుగొండ మండలం జనసేన పార్టీ మండల కమిటీ సంయుక్త కార్యదర్శి లక్కు వర్మ, జనసేన పార్టీ ఆచంట నియోజకవర్గ ఐటి కో-ఆర్డినేటర్ సాదా ఆదినారాయణ, సీనియర్ జనసేన పార్టీ నాయకులు నక్కావారిపాలెం మరియు సిద్ధాంతం కోర్ సలహాదారుడు దార్ లంక మారుతి వ్యక్తిగతంగా కలిసి అతనికి మరియు అతని కుటుంబానికి మనో దైర్యాన్ని అందించండం జరిగింది.

## కంచికచర్లలో జోరుగా క్రియాశీల సభ్యత్వ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: కంచికచర్ల, ఆదివారం కంచికచర్ల పట్టణంలో జనసేన పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో క్రియాశీల సభ్యత్వాలు నమోదు చేయించుకున్నట్లు జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పుట్టా స్వరూప తెలిపారు. కంచికచర్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఎదురుగా జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కౌంటర్ వద్ద మండలంలోని పలు గ్రామాల నుండి జనసేన పార్టీ అభిమానులు క్రియాశీల సభ్యత్వాలు నమోదు చేయించుకున్నారని ఆమె తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం ద్వారా 5 లక్షల రూపాయలు ప్రమాద భీమా 50 వేల రూపాయలు మెడికల్ బీమా లభిస్తుందని ఈ అవకాశాన్ని జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ప్రమాదంలో వ్యక్తి ని కోల్పోవడం కుటుంబం రోడ్డున పడటమేనని అటువంటి పరిస్థితుల్లో జనసేన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద భీమాతో ఐదు లక్షల రూపాయలు అందించి కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలవాలని సంకల్పంతో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా కోటి రూపాయలు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దినేడి హరిబాబు, కొఠారు దేవేంద్ర, తోట ఓంకార్, పుప్పాల వేణుగోపాల్, సాయి హేమంత్, కుసునూరి నరసింహారావు, కుర్రా నాని, పెరుమాళ్ళ సురేష్, సాయిబాబా, గోపి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదు ప్రతినిధులకు శుభాభినందనలు




















అల్లవరం మండలంలో జనసేన క్రియాశీల సభ్యత్వాలకు కృషిచేసిన ప్రతి ఒక్క సభ్యత్వ నమోదు ప్రతినిధికి, కార్యకర్తలకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు !!! 100 కు పైగా జనసేన సభ్యత్వాలు చేయించిన సభ్యత్వ నమోదు ప్రతినిధులకు శుభాభినందనలు..!!

మనందరికీ పార్టీ పట్ల నిబద్ధత, పట్టుదల, కార్యదీక్ష, క్రమశిక్షణ ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...
జై జనసేన !! జై పవన్ కళ్యాణ్!! జై హింద్!!!



**- వేణు పలచోళ్ళ,**
**కొమరగిరిపట్నం**
**జనసేన పార్టీ**
**అల్లవరం మండలం**
**అమలాపురం నియోజకవర్గం**

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 08 మార్చి 2022




## ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులతో సమావేశమైన శంకర్ గౌడ్

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర బాధ్యులు నేమూరి శంకర్ గౌడ్ ఆదివారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులతో సమావేశమయ్యారు. మార్చ్ 14న మంగళగిరిలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవసభ, క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసైనికులతో చర్చించారు. పార్టీ అభివృద్ధి కోసం అంతా ఒక తాటిపై నడవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు అర్హమ్ ఖాన్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం, సాంస్కృతిక విభాగం కార్యదర్శి దుంపటి శ్రీనివాస్, నగర అధ్యక్షులు మిరియాల జగన్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు వంగా లక్ష్మణ్ గౌడ్, వీరమహిళ విభాగం చైర్ పర్సన్ కావ్య, విద్యార్థి విభాగం అధ్యక్షులు సంపత్ నాయక్, యువజన, విద్యార్థి విభాగం నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.







## కూకట్ పల్లి జనసేన కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గంలో కె.పి.హెచ్.బి కాలనీలో జనసేన పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా తుమ్మల మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ వీరమహిళ వైస్ ప్రెసిడెంట్ నిహారిక విచ్చేసి పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు మరియు కూరగాయలు పంపిణీ చేశారు మరియు కేక్ కటింగ్ చేసి వేడుకలు జనసేన పార్టీ కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 114 డివిజన్ ప్రెసిడెంట్ కొల్ల శంకర్, జనసేన పార్టీ వీర మహిళా విభాగం ముంతాజ్, భాగ్యలక్ష్మి, మహాలక్ష్మి, అంజి మరియు జనసేన నాయకులు పాల్గొనడం జరిగింది.




## కొమరగిరి గ్రామంలో పర్యటించిన మాకినీడి

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి యు కొత్తపల్లి మండలం కొమరగిరి గ్రామంలో తల్లిబోయిన అప్పయ్యమ్మ(81) ఇటీవల మరణించడం జరిగింది. వారి నివాసానికి వెళ్ళి పరామర్శించి ఆమె చిత్రపటానికి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. తల్లిబోయిన వీర వెంకట సత్యనారాయణ, అడబాల సత్యనారాయణ, కట్టూరి శ్రీను, నక్క శ్రీను, తల్లిబోయిన అప్పారావు, తల్లిబోయిన భద్రరావు, తల్లిబోయిన రాఘవ, తల్లిబోయిన మణికంఠ స్వామి, నక్క మాధవ, అనసూరి చిన్న,జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.






## తణుకు నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం

శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా, తణుకు నియోజకవర్గం జిల్లా కార్యదర్శి అన్నెం విశ్వప్రభు నాయకత్వంలో క్రియాశీలక సభ్యత్వం యొక్క విధివిధానాలు, అవశ్యం గురించి జనసైనికులకు వివరిస్తూ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేస్తున్న అత్తిలి జనసేన నాయకులు గంటా నాగరాజు, బడేటి కృష్ణ, బడేటి త్రినాధ్, శ్రీమతి పుప్పాల కుమారి, గూడపాటి రాకేష్, జవ్వాది రామ్ ప్రసాద్, తలారి కళ్యాణ్, రాంబాబు తదితరులు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 08 మార్చి 2022



## మహిళా దినోత్సవం ప్రత్యేక కథనం



### కృష్ణా జిల్లా జనసేన తొలి వీర మహిళ శ్రీమతి లావణ్య శ్రీనివాస్ కొఠారి

కృష్ణాజిల్లా అంటేనే వర్గ రాజకీయాలకు పెట్టింది పేరు. అలాంటి జిల్లాలో పట్టుమని పాతికేళ్ళు కూడా లేని ఒక ఆడపిల్ల జనసేన జెండా భుజాన వేసుకొని ఊరూరు తిరిగింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళింది. మొదట ఉద్యోగం చేస్తున్నే వారాంతంలో పార్టీ సేవా కార్యక్రమాల ద్వారా పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళిన లావణ్య తర్వాత చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిస్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంది. ఒక ప్రక్క మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నే, మరోప్రక్క ప్రజాసంఘాలతో కలిసి పేదల ఇళ్ళ స్థలాల కోసం ప్రజాపోరాటాలు చేసింది. జనసేన ఐటీ మీట్, కృష్ణాజిల్లాలో నిర్వహించిన జనసేన ఔత్సాహిక సభల్లో చురుకైన పాత్ర పోషించింది. 2019 అసెంబ్లీ, పెనమలూరు అసెంబ్లీ, బందరు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఉదయం నుండి రాత్రి వరకు అలుపెరుగకుండా పార్టీ ప్రచార కార్యక్రమాల్లో ముందుండి పార్టీని నడిపించింది.

పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ పరాజయం పాలైనా ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా పార్టీ జెండాను మోసిందే తప్ప పార్టీని వీడలేదు. కరోనా మొదటి లాక్ డౌన్ సమయంలో కూడా అనేక మంది వలస కూలీలకు భోజన సదుపాయాలు అందించడమే కాక విజయవాడలో చిక్కుకుపోయిన కొంతమంది వలస కూలీల పరిస్థితిని జనసేన నాయకుల దృష్టికి తీసుకువచ్చి, వారి సాయంతో వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చింది. మొన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో  అధికార పార్టీ ఒత్తిళ్ళు పెరిగినా కూడా భయపడకుండా సొంత పిన్నిని, సొంత చెల్లిని స్థానిక సంస్థల బరిలో నిలిపింది. ఒక ఆడపిల్లవి నువ్వు ఇంత ఎలా చేయగలుగుతున్నారు అని అడిగితే పవన్ కళ్యాణ్ గారి మీద భరోసా, మా నాన్న కొఠారి శివాజీ గారి తోడ్పాటు, సొంత సోదరిలా చూసుకునే జనసైనికుల సహకారం వల్లే సాధ్యమని చిరునవ్వుతో చెబుతున్నారు.












### తనగురించి తన మాటల్లోనే...

ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబ నేపథ్యం... పైగా ఆచార సంప్రదాయాలకు పెద్ద పీట వేసే ఉమ్మడి కుటుంబం... తాతయ్య నానమ్మల మధ్య పెరిగిన లావణ్య కొఠారి గారు వారి తాతగారి నుండి క్రమశిక్షణ ని అలవరుచుకొని వారి తండ్రి గారు అయిన శివాజికొఠారి గారి  ప్రోత్సహం తో  సామాజిక సమస్యలపై స్పందించటం,తప్పు జరిగితే వెను వెంటనే దైర్యం గా ప్రశ్నించటం , మన సామాజిక  హక్కుల కోసం  పోరాడటం వంటివి చుట్టూ ఉన్న వారికి ఏదైనా ఆపద కలిగితే వారికి చేతనైన సహాయం చేయటం వంటివి చిన్నతనం నుండి  పునికిపుచ్చుకున్నారు...



కాలేజీ సమయం లో N.C.C లో చేరి బెస్ట్ కాడెట్ అవార్డ్ తో పాటు సీనియర్ అండర్ ఆఫీసర్ గా గుర్తింపు పొంది ఎంతో భాద్యతగా తన ర్యాంక్ నీ కొనసాగిస్తూ సుమారు  100 మందికి లీడర్ గా నాయకత్వం వహించి తనలోని నాయకత్వ లక్షణాలకు పదునుపెట్టారు. చదువుకొనే రోజుల నుండి తన స్నేహితులతో కలిసి సామాజిక కార్యకలాపాలు లో పాల్గొనటం, సొంతగా తనకి తోచిన సహాయం చేయటం అలవాటుగా మార్చుకున్నారు. తరువాత వృత్తి రీత్యా హైదరాబాద్ లో ఉంటూ అక్కడ కూడా ఎన్నో సమస్యలపై స్పందిస్తూ, సామాజిక హక్కుల కోసం అక్కడి వారితో కలిసి ఎన్నో  పోరాటాలు చేశారు. మరో వైపు గ్రామాల నుండి చదువు పూర్తి చేసుకొని ఉద్యోగం కోసం మొదటిగా హైదరాబాద్ వస్తున్న ఎంతో మంది విద్యార్థినులకు వసతి మరియు ఉద్యోగ అన్వేషణలో ఉన్న వారికి తన సన్నిహితులు ద్వారా ఐ. టి ఉద్యోగాలు రిఫర్ చేసి ఎంతో మందికి ఉపాధి  అవకాశాన్ని కల్పించారు .

### జనసేనతో ప్రయాణం...

2014లో  శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్థాపించిన జనసేన పార్టీ కి ఆకర్షితురాలై జనసేన పార్టీని అనుసరించటం మొదలు పెట్టారు. మొదటి నుండి వారిది రాజకీయ నేపథ్యం మరియు  రాజకీయం గా కొంత  అవగాహన ఉన్న కుటుంబం కాబట్టి వారి కుటుంబ సభ్యుల నుండి ఎటువంటి ఆటంకాలు తనకి అడ్డురాలేదు. పైగా వారి పూర్తి ప్రోత్సాహం మరియు  సహకారం తోడవడంతో  ఇంకా వెను తిరిగి చూడకుండా ముందుకు సాగారు మన వీర మహిళ.

ఐ.టి సంస్థలో ఉద్యోగం చేస్తూ వారాంతం లో తన గ్రామానికి వచ్చి జిల్లాలో జరిగే జనసేన కార్యక్రమాలలో పాల్గొనే వారు. తొలి నాళ్ళ లో కృష్ణా జిల్లా వ్యాప్తం గా జనసేన కి సంభందించి ఏ చిన్న కార్యక్రమం  జరిగినా  ఒంటరి జనసేన వీర మహిళ గా తన తండ్రి తో కలిసి ఎంత దూరమైన  ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేసి కార్యక్రమాలకు హాజరు అయ్యేవారు. తనకి తెలుగు భాష మీద ఉన్న పట్టు మరియు తన వాక్చాతుర్యం తోడై తన ఉపన్యాసాలు అనర్గళంగ ప్రసంగిస్తూ చుట్టూ ఉన్న ప్రజలను ఆకర్షించే వారు.  అదే క్రమం లో స్వచ్ఛందంగా గా జనసేన ఐ.టి అభిమానులు ఏర్పాటు చేసే జనసేన ఐ.టి మీట్ లకు తాను ఒక మహిళా ఆర్గనైజర్ గా మరియు స్పీకర్ గా హైదరాబాద్, బెంగుళూరు వంటి ప్రాంతాలలో మీటింగ్స్ ఏర్పాటు చేసి పాల్గొనే వారు.


కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 08 మార్చి 2022




జనసేన పార్టీ ఆఫీసు నుండి వచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని తన తోటి సైనికుల సహాయ సహకారాలతో పూర్తి చేసేవారు. 2019 ఎన్నికల సమయంలో పార్లమెంట్ అభ్యర్థి, మరియు అసెంబ్లీ అభ్యర్థుల నామినేషన్ దగ్గర మొదలుకొని ఎన్నికల ప్రచారం వరకు నియోజవర్గం లో ని అన్ని ప్రాంతాల లో ఉదయం నుండి రాత్రి వరకు నిర్విరామంగా ప్రతి రోజూ పాల్గొనే వారు. నియోజకర్గంలో ప్రతి కార్యక్రమం ముందు ఉండి నడిపించే వారు. ఎన్నికల సమయం లో ఎన్నికల ప్రచార ఏర్పాట్లు నుండి మండలం లో బూత్ ఏజెంట్లు ఏర్పాటు వరకు అన్ని విషయాల లో తన పాత్ర పోషించారు.

కరోనా మొదటి లాక్ డౌన్ సమయం లో ఇంట్లో నుండి నిత్యావసర సరుకుల కోసం కూడా బయటకి రావటానికి ప్రజలు సంకొచిస్తున్న సమయం లో ధైర్యం గా ఒంటరి వీరమహిళ గా తన కుటుంబ సభ్యులు సన్నిహితుల సహకారం తో మూడు రోజులు కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నే వంటలు చేసి వలస వెళుతున్న పాదచారులకు మరియు వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసు శాఖ వారికి,ఆర్టీసి సిబ్బందికి ఆహారం అంద చేశారు.





తరువాత N.R.I సభ్యుల సహకారం తో తన స్వగ్రామం లో మొదట సుమారు 100 కుటుంబాలకు కాయగూరలు, వంట నూనె అందచేశారు. మరల తన స్నేహితులు, సన్నిహితులు సహాయంతో విడతల వారికి వారి స్వగ్రాంలో ని ప్రతి కుటుంభానికి కాయగూరలు, వంటనూనె అందించారు. మొదటి రోజు ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా సహకరించిన వారిని



అధికార పార్టీ వారు బెదిరింపులకు గురి చేశారు. దానికి భయపడి వితరణకు ఏ ఒక్కరూ ముందుకు రాలేదు... అయినా ఆగకుండా తన కుటుంబ సభ్యులతో కలిసి గడప గడప కి చేర వేశారు. అదే సమయం లో గ్రామ ప్రజలలో జనసేన గురించి సానుకూలత ఏర్పడటం తో ఓర్వ లేని అధికార పార్టీ నాయకులు అర్ధరాత్రి తన కుటుంబం పై అసభ్య పదజాలం తో ధ్వజమెత్తి ఇంటి ముందు గందరగోళం సృష్టించారు, అయినా ఏ మాత్రం అదరలేదు బెదరలేదు.

తరువాత తాను తన భర్త వృత్తి రీత్యా విదేశాలలో ఉండటం తో తాను విదేశాలకు పయనం అయ్యారు.
ఇంకా జనసేన కార్యక్రమాలకు స్వస్తి చెప్పి ఉంటారు అనుకుంటే పప్పులో కాలేసినట్టే తాను వెళ్లిన అతి కొద్ది రోజుల కే స్థానిక ఎన్నికల నోటఫికేషన్ వెలువడింది. తరువాత తాను తన భర్త వృత్తి రీత్యా విదేశాలలో ఉండటం తో తాను విదేశాలకు పయనం అయ్యారు. అంతే ఎలాగైనా జనసేన ఎన్నికల బరి లో ఉండాలి అని ధ్రుడ నిశ్చయం తో గ్రామం లో ఉన్న జనసేన సానుభూతి పరులను ఫోన్ ద్వారా ఎన్నికలలో జనసేన నుండి పోటీ కి రావలసిందిగా కోరారు కానీ అధికార పార్టీ నాయకులకు భయపడి ఏ ఒక్కరూ ముందుకు రాలేదు. అయినా ఎక్కడా నిరుత్సాహ పడకుండా తన సోదరి డాక్టర్ రాహిత్య కొఠారి గారిని సర్పంచ్ అభ్యర్థిగా మరియు వృత్తి రీత్యా వ్యవసాయం చేసుకొనే చిన్నాన్న గారి అబ్బాయిని ఒకే ఒక వార్డ్ మెంబర్ గా , మరియు ఎంపీటీసీ అభ్యర్థి గా కుటుంబం తప్ప వేరే ప్రపంచం తో పని లేని సాధారణ గృహిణి అయిన వారి పిన్ని గారిని పోటీలో నిలబెట్టి కొమ్ములు తిరిగిన 2 బలమైన పార్టీ లకు ఒంటరిగా సవాలు విసిరారు, గెలుపు ఓటముల తో పని లేకుండా జనసేన పార్టీ మనుగడ మాత్రమే ముఖ్యం జనసేన కూడా ప్రత్యర్థి పార్టీల తో బరిలో ఉంది అని గ్రామ ప్రజలకు తెలిసేలా చేసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసిన లావణ్య కొఠారి గారి తెగువ అమోగం.



ఇప్పటికీ సమయం కుదిరినప్పడల్లా జనసేన NRI విభాగం తో కలిసి పార్టీ కార్యక్రమాల్లో పరోక్షంగా ఆన్లైన్ మీటింగ్స్ ద్వారా పాల్గొంటున్నారు.
జనసేన కోసం ఎక్కడికైనా ఎప్పుడైనా తాను సిద్ధం, జనసేనాని కోసం అలుపెరుగని పయనం తన సొంతం. తన జనసేన ప్రయాణం లో ఎంతో మంది సన్నిహితులు, స్నేహితులు ప్రోత్సహం సహకారం, ఎన్నో కొత్త పరిచయాలు, తో నిర్విరామంగా కొనసాగిస్తున్నారు.
చివరిగా తన భర్త ప్రోత్సహం సహకారం ప్రోద్బలం మరియు అత్తవారింట కూడా రాజకీయ నేపథ్యం కావటం తో తనకి మరింత బలం తొడవటం కొసమెరుపు...
నా ఈ ప్రయాణం లో అనునిత్యం నన్ను ప్రోత్సహిస్తూ, నా ఉన్నతిని ఆకాంక్షించే నా కుటుంబ సభ్యులకు, నా తోటి జనసైనికులకు , పెద్దలకు అందరికీ నా హృదయ పూర్వక ధ్యవాదములు. మన భావితరాల భవిష్యత్ కోసం అహర్నశలూ శ్రమిస్తూ నాలాంటి ఎంతో మంది యువతకు ఆదర్శంగా మరియు భవిష్యత్ పై భరోసా కల్పిస్తున్న జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు – శ్రీమతి లావణ్య శ్రీనివాస్ కొఠారి.



**కూర్పు - టీం శతఘ్నిన్యూస్**







# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 08 మార్చి 2022






















































మారుమూల గ్రామాల్లో ఉండే సామాన్య జనసైనికుడు చేసే కార్యక్రమాలను సైతం బాహ్యప్రపంచానికి తెలియజేయడానికి మరియు వారి గళాన్ని వినిపించడానికి మీ ముందుకు వచ్చింది శతఘ్ని న్యూస్. కావున మీ అందరూ జనసైనికులు చేసే కార్యక్రమాలను మా వాట్సప్ నంబర్ కు పంపించండి. మీరు పంపించే కార్యక్రమాలను మా వెబ్ సైట్, ఈ-పేపర్ మరియు ఛానల్ లో ప్రచురించడం జరుగుతుంది. మా వాట్సప్ నంబర్: 9440176789